# అగ్రరాజ్యంలో అంబరాన్నంటిన సంబురాలు..

## అమెరికాలో ఎమ్మెల్సీ తాతా మధుకు నీరా'జనం'

- అట్లాంటా, న్యూయార్క్ నగరాల్లో వివిధ తెలుగు అసోసియేషన్ల ఘన సత్కారం
- ఎమ్మెల్సీగా తొలిసారి యూఎస్ఏలో పర్యటన
- అమెరికా పర్యటనలో బిజీబిజీగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు
- మీ గెలుపు మాకూ గెలుపేనని ఎన్నారైల ప్రశంసలు, సన్మానాలు
- మీ ప్రేమానురాగాలను జీవితాంతం గుర్తుంచుకుంటానన్న ఎమ్మెల్సీ తాతా మధు

కెరటం న్యూస్ ప్రత్యేక ప్రతినిధి

**ప్రపంచంలోని అగ్రరాజ్యంగా** చెప్పుకునే అమెరికాలో తెలుగు తేజం వెలుగులు విరజిమ్మింది.. ఒకప్పుడు తమతో కలిసి ఎన్నారైగా పనిచేసి, తెలుగు జాతిని ఐక్యం చేసి నాడు తెలంగాణ ఉద్యమ సమయంలో అమెరికాలోనూ వివిధ కార్యక్రమాలు నిర్వహించి తెలంగాణ రాష్ట్రపర్పాటును ఆవశ్యకతను వివరించి ఖండాంతరాల్లోనూ తెలంగాణ వాదాన్ని వినిపించిన నాటి తానా బాధ్యులు, ప్రస్తుతం ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు తాతా మధుసూదన్‌కు అమెరికాలోని వివిధ రాష్ట్రాల్లో ఎన్నారైలు ఘనస్వాగతం పలికారు. మారుమూల కుగ్రామం పిండిప్రోలు నుండి ఖండాంతరాలకు తాకిన ఆయన ప్రస్థానాన్ని అమెరికాలోని తెలుగు జాతి ప్రజలు వేనోళ్ల కీర్తిస్తూ సగర్వంగా సన్మానించుకుని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌ను అభినందనలతో ముంచెత్తారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ఎమ్మెల్సీ తాతా మధు తొలిసారిగా ఎమ్మెల్సీగా రావడంతో అట్లాంటా, న్యూ యార్క్ సహా వివిధ నగరాల్లో ఘనస్వాగతం పలికేందుకు భారీ ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్సీ తాతా మధు అమెరికా పర్యటనపై కెరటం న్యూస్ అందిస్తోన్న ప్రత్యేక కథనం...



### అట్లాంటా, న్యూయార్క్ నగరంలో ఎమ్మెల్సీ తాతా మధుకు నీరా'జనం'

అమెరికా పర్యటనలో ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు తాతా మధుసూధన్‌ను అట్లాంటా, న్యూయార్క్ నగ రాలలో ప్రవాస భారతీయులు ఘనంగా సత్కరిం చారు. ప్రధానంగా ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఎన్నికైన తరువాత మొదటిసారి అమెరి కాలో పర్యటిస్తున్న ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షు లు, ఎమ్మెల్సీ తాతా మధుసూధన్‌కు న్యూయార్క్ నగరంలో తానా మాజీ అధ్యక్షులు తాళ్లూరి జయశేఖర్ నాయకత్వంలో న్యూయార్క్ రాష్ట్రం లోని ప్రవాస భారతీయులు ఘనంగా సత్కరించా రు. ఈ కార్యక్రమంలో అనేక మంది ప్రముఖ ప్ర వాస భారతీయులు పాల్గొన్నారు. అటా మాజీ అధ్యక్షులు, ప్రముఖ పారిశ్రామికవేత్త పైళ్ళ మల్లా రెడ్డి, తానా మాజీ అధ్యక్షులు, ప్రముఖ డాక్టర్ అయోద్యారామిరెడ్డి, కొండబోలు రవికుమార్, డాక్టర్ తిరుమలరావు, మన్నం రమణ, లక్ష్మారెడ్డి, న్యూయార్క్ తెలుగు అసోయేషన్ మాజీ అధ్యక్షులు వెంకటేష్ ముత్యాల, రావు ఓలేటి, క్రిష్ణశ్రీ, శిరీష తునుగుంట్ల, నాగండ్ల దృవాచౌదరి పాల్గొన్నారు.

### మా గుండె ధైర్యం మీరే..

అమెరికాలోని ఎన్నారైలు ఎమ్మెల్సీ తాతా మధుకు సత్కారం చేసే క్రమంలో ఆయన జీవన ప్రస్థానాన్ని సభా వేదికగా కీర్తించారు. ముఖ్యంగా అమెరికాలో తెలుగు జాతికి గర్వకారణంగా పేరు సంపాదించుకున్న తాతా మధును అనేక రకా లుగా కొనియాడారు. ఏకాగ్రతతో ఏ పనిన్కైనా చే పట్టే నిబద్ధతా, సాధించే సంకల్పబలం, విశ్వాసం తో దూసుకుపోయే నాయకత్వం- ఆయనే మన మధుసూదన్ తాతా. ఎన్నారైలు ప్రేమగా మధు తాతా అని ప్రశంసలతో





ముంచెత్తారు. ఖమ్మం జి ల్లా, పిండిప్రోలు గ్రామం లో తాతా వెంకట కిష్టయ్య, తాతా కమలమ్మకు జన్మిం చారు. పువ్వు పుట్టగానే పరిమళించే రీతి చిన్నతనం నుంచే విద్యార్థి నాయకునిగా, నలుగురికీ చేదోడు వాడో దుగా, అక్కరకు అవసరమొచ్చే మిత్రునిగా పేరుపొందా రు. అన్యాయాలను ఎదురించే ఉద్యమాల ఖిల్లా ఖమ్మం జిల్లా పేరు నిలబెడుతూ ఎదిగారు. డిగ్రీ, పోస్టుగ్రాడ్యు యేట్, లా ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పూర్తి చేశారు. అమెరికాలోని అట్లాంటా నగరానికి వచ్చిన తరువాత ఇక్కడి తెలుగువారి అవసరాల కొరకు ఏర్పాటు చేసిన తెలుగు సంఘంలో అందరి మన్ననలతో 'తామా' ప్రెసి డెంటుగా సేవలందించారు. తెలుగువారు గర్వపడే అమె రికా తెలుగు సంస్థ 'తానా' కి కోశాధికారిగా, కార్యదర్శిగా సేవలందించారు. సోదర సంస్థలైన 'ఏటీఏ', 'ఎన్ఏటీఏ', 'జీఏటీఈఎస్' మరియు 'టీడీఎఫ్' కార్యక్రమాలకు సంపూర్ణ సహాయ సహకారాలు అందించడం జరిగింది. అవసరమైన తెలుగువారికి నేనున్నానన్న ధైర్యం అందించారంటూ అభినందించారు.





## నాడు కేసీఆర్ గొంతుకగా తెలుగు జాతిని ఐక్యం చేసిన ఘనత..

ప్రత్యేక తెలంగాణ ఆశయం కోసం ఆనాడు కేసిఆర్ ఇచ్చిన పిలుపుతో అమెరికాలో ఎన్నో కార్యక్రమాలు జరిపి ఎనారైలతో కలసి నడచిన నాయకుడు మన మధు తాతా అని ప్రశంసలు కురిపించారు. కేసిఆర్ పిలుపు మేరకు 2014 లో తెలంగాణా రాష్ట్ర సమతిలో చేరారు.



అనతికాలంలోనే ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీస్సులతో పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించి పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడంలో కీలకపాత్ర పోషించారు. వీరు పార్టికి ఇచ్చిన విజయాలు కోకొల్లలు. 2014-నల్గొండ పార్లమెంట్ ఎలక్షన్ బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వహించారు. 2015లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా, ఉమ్మడి ఖమ్మం జిల్లా బాధ్యతలు స్వీకరిం చారు. తదనంతరం పాలేరు ఉప ఎన్నికల బాధ్యతలు, ఖమ్మం ప్లీనరీ బాధ్యతలను తన భుజాలనెత్తుకున్నారు. ఎలాంటి పనిన్కైనా అలవోకగా చేసే నేర్పు గల నాయకుడు మధుగారికి మిగిలిన బాధ్యతలు ఒకదాని వెనకు ఒకటి వచ్చాయని గుర్తుచేసుకున్నారు. 2017-సింగరేణి కార్మిక సంఘం ఎన్నికలలో ఇల్లందు బాధ్య తలు, 2018-శాసన సభ ఎన్నికలలో ఇల్లందు నియో జక వర్గ బాధ్యతలు, 2019-ఖమ్మం జిల్లా స్థానిక సంస్థ ల ఎన్నికల బాధ్యతలు చేపట్టి మంచి ఫలితాలు సాధిం చారని గుర్తుచేసుకున్నారు.

## ప్రతిష్టాత్మక సార్వత్రిక ఎన్నికల్లో కీలక బాధ్యతలు..

కేసీఆర్‌కు నమ్మిన బంటుగా ప్రత్యేక స్థానం దక్కిం చుకున్న తాతా మధుకు 2019 -ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల బాధ్యతలు అప్పగించారు. అనంతరం 2019 హుజుర్ నగర్ ఉప ఎన్నికల బాధ్యతలు, 2020-ఇల్లం దు మున్సిపల్ ఎన్నికల బాధ్యతలు, ఖమ్మం జిల్లాలో జరిగిన అన్ని స్థానిక సంస్థల ఎన్నికల బాధ్యతలు. 2021 లో తిరిగి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ, ఉమ్మడి ఖమ్మం జిల్లా బాధ్యతలను స్వీకరించారు. హుజురాబాద్, నాగార్జున సాగర్ మరియు మునుగోడు ఉప ఎన్నికల బాధ్యతలు. తదనంతరం భద్రాద్రి - కొత్తగూడెం మరియు ఖమ్మం జిల్లా పార్టీ సంస్థాగత నిర్మాణ బాధ్యతలు, బాధ్యతలు అలవోకగా నిర్వహించా రు. ఎలాంటి పనిన్కైనా ఎంతో సునాయసంగా చేసే మన నాయకుడు మధు తాతా విజయానికి మారు పేరుగా నిలచారు. బీఆర్ఎస్ పార్టీ అప్పజెప్పిన ఎన్నో బాధ్యతల ను చిత్తశుద్ధితో నిర్వహిం చారని గుర్తుచేసుకున్నారు.



## విధేయతకు దక్కిన సత్కారం జోడు పదవులు..

పార్టీకి అనేక విజయాలను అందించటంలో కీలక పాత్ర పోషించిన మన మధుకు గుర్తింపుగా తెలంగాణా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు 2021 డిసెంబర్‌లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో సీనియర్లను పక్కనబెట్టి ఖమ్మం జిల్లా నుండి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించడం జరిగిందని ప్రవాసభారతీయులు అభినందించారు. ఈ విజయంతో మన మధు ముఖ్య మంత్రి కెసిఆర్ మనసులో సుస్థిరస్థానం సంపాదించు కోవడం జరిగింది. రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత క్లిష్టమైన జిల్లా ఖమ్మం జిల్లా. స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం తరువాత నెల తిరగకముందే కెసిఆర్ ఖమ్మం జిల్లా పార్టీ బాధ్యతలు కట్టబెడుతూ మన మధును జిల్లా అధ్యక్షుడిగా నియమించడం జరిగిందని తమ సందేశంలో సగర్వంగా వినిపించారు. ఇది ఖమ్మం జిల్లా రాజకీయాలలో పెనుసంచలనమంటూ గుర్తుచేసుకున్నారు. భవిష్యత్తులో మన మధు మరిన్ని విజయాలు సాధించి రాజకీయంగా మరింత ఎత్తుకు ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నాము అని తమ ప్రసంగంలో అభినందనలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ మీ ప్రేమను, అభిమానాన్ని జీవితాంతం గుండెల్లో దాచుకుంటానని ఆనందం వ్యక్తం చేశారు.



